విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

నిబంధనలకు నీళ్లు- జోరుగా మట్టి తోలకాలు

- జేబులు నింపుకుంటున్న మట్టి తోలకందారులు
- నెలవారి మామూళ్లు దండుకుంటున్న అధికారులు

విశాలాంధ్ర-మండవల్లి: నిబంధనలు, ప్రభుత్వ అనుమతులు సామాన్యులకు మాత్రమేనా .. రాజకీయనేతలకు, మైనింగు నిర్వాహకులకు, బడా బాబులకు వర్తించవా అనే వ్యాఖ్యానాలు మండల ప్రజల నోట వినిపిస్తున్నాయి. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ, ఆర్వైలు,విఆర్వోలు ఉన్నా మండలంలో మాత్రం మట్టి తోలకందారుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదనే విమర్శలు న్నాయి .ప్రభుత్వాదాయానికి గండికొట్టే అక్రమార్కుల ఆగడాలను అడ్డుకుని ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో మండలంలో సార్వా వరి కోతలు ఆరంభం అయిన (డిశెంబరు నెల)నాటి నుండే మట్టి తోలకాలు రేయింబవళ్లు నిర్విఘ్నంగా సాగిపోతున్నాయి. భూముల ధరలకు రెక్కలు పెరగటంతో ఏటా వ్యవసాయ భూములు, ఆక్వా చెరువులు నివేశస్థలాలుగా మార్పు చేసేస్తుం డటంతో పెద్ద ఎత్తున పూడికలు పాగిపోతు న్నాయి. మట్టి తవ్వకాలకు స్థలాలు, పూడికకు అనుమతులు ఉన్నాయో లేవో అనే ప్రస్తావన లేకుండానే అధికారులు ముందస్తుగానే సొమ్ములు దండుకుంటు న్నారనే ఊహాగానాలు జోరందుకు న్నాయి. మండలంలో అయ్యవారిరుద్ర వరం, కొర్లపాడు, పెరికెగూడెం, లింగాల, గన్నవరం, పుట్లచెరువు గ్రామాల్లో పెద్ద ఎత్తున మట్టి తోలకాలు సాగిపోతు న్నాయి. చావలిపాడు, భైరవపట్నం గ్రామాల్లో కైకలూరు మండలం నుండి ట్రిప్పర్లతో యథేచ్ఛగా మట్టిని తరలిస్తూ చేపల చెరువులను సైతం పూడ్చేస్తున్నారు. హైవే విస్తరణ పనులు వేగంగా సాగుతుండటంతో సారవంత మైన పంట పొలాల్లో మట్టిని రోడ్డు పనులకు తరలించేస్తు న్నారు. పంట భూములు చెరువులుగా మార్పు చేసేందుకు, మట్టితరలింపునకు, చెరువుల పూడిక లకు అనుమతులు ఉన్నాయా అనేది ప్రశ్నార్థ కంగా మారింది.మైనర్లే డ్రైవర్లు, మట్టి ట్రాక్టర్లపై పరదాలు ఉండవు, గ్రామాలు, మండలాలు దాటి మట్టి తరలిపోవటం, మితి మీరిన వేగంతో ట్రాక్టర్లు, మట్టి టిప్పర్లు రహదారులను ధ్వంసం చేస్తూ పరుగులు పెడుతున్నా అధికారుల్లో చలనం రాకపోవటం గమనార్హం. గ్రామాల్లో సచివాల యాలు, విఆర్వేలు,విఆర్వోలు ఉన్నా మట్టి తోలకా లను మాత్రం అడ్డుకోకపోవటం విమర్శలకు తావిస్తోంది. చావలిపాడు,భైరవపట్నం గ్రామాల్లో జాతీయ రహదారిని ఆనుకుని చేపలచెరువులను పెద్ద ఎత్తున పూడికచేస్తున్నా మైనింగు ,రెవిన్యూఅధికారులు కన్నెత్తి చూడటం లేదనే వాదనలున్నాయి. కొర్లపాడు,లింగాల గ్రామాల్లోను గత రెండు నెలలుగా హైవే పనులకు మట్టిని ఇష్టారాజ్యంగా తరలించేస్తున్నారు. మీడియా ముసుగులో నకిలీ విలేఖర్లు సైతం ద్విచక్రవాహ నాలు, కార్లలో అక్రమాలు జరిగే చోట ప్రత్యక్షమై జేబులు నింపేసుకుంటున్నారనే ఆరోపణలు ఊపందుకుంటున్నాయి.ప్రెస్ పేరుతో పెద్ద ఎత్తున ద్విచక్రవాహనాలు రహదారులపై చక్కర్లు కొడుతున్నాయని చెరువుల వద్దకు వచ్చేవారు అసలు ఎవరు.నకిలీలు ఎవరో తెలియటం లేదనే మాటలు పలువురి రైతుల నోట వినిపిస్తున్నాయి.

అక్రిడేషన్‌కు పాత్రికేయులు మే10 లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరు జిల్లాలోని పాత్రికేయులకు 2023, 2024 సంవత్సరాలకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేందుకు దరఖాస్తులను మే 10వ తేదీ లోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలోతెలిపారు. పాత్రికేయులు తమ దరఖాస్తులను వెబ్ సైట్ లో ఆన్ లైన్ విధానంలో సమర్పించాలని, జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, పాస్ పోర్టు సైజ్ ఫోటో, అవసరమైన డాక్యుమెంట్లు పిడిఎఫ్ ఫార్మాట్ లో ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని, అనంతరం సదరు దరఖాస్తును, దరఖాస్తుతో పాటు అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ల జిరాక్స్ ప్రతులను జిల్లా సమాచార పౌరసంబంధాధికారి కార్యాలయం ఏలూరు చిరునామాకు మే , 10వ తేదీ లోగా అందించాలన్నారు.

అకాల వర్షంతో రైతుల తీవ్ర అవస్థలు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్: ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షం రావడంతో కల్లాల్లో ధాన్యం తడిసి ముద్ద అయ్యింది. శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అధిక ఉష్ణోగ్రత ఉన్న వాతావరణం మధ్యాహ్నం నుంచి ఒక్కసారిగా మార్పులు రావడంతో రూరల్

మండలంలో జగన్నాధపురం, మాధవరం, ఉప్పరగూడెం, దండగర్ర, నవాబ్ పాలెం, కృష్ణాయపాలెం, ఆరుళ్ళ, పడాల, మోదుగగుంట, అప్పారావుపేట, తాడేపల్లి తదితర గ్రామాల్లో అకాల వర్షం పడింది. దీంతో రైతులు కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని, గోనె సంచుల్లో పెట్టిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు బరకాలు కప్పుతూ రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. తాడేపల్లిగూడెం మార్కెట్ యార్డ్లో ఆరబెట్టిన ధాన్యం సైతం తడిసిపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఆరబెట్టిన ధాన్యం కొనడానికి ముందుకురాని మిల్లర్లు, అధికారులు ఇప్పుడు అకాల వర్షం కారణంగా తడిసిపోయిన ధాన్యాన్ని కొనే పరిస్థితి ఉండదేమోనని పలువురు రైతులు శనగన రాంబాబు, గొరుసుపూడి సర్వేశ్వరరావు, అరసాల ప్రసాదు, ఆరుగొలను బాలయ్య, గొరుసుపూడి దానయ్య, నిడదవోలు త్రినాధరావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారి అర్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ రాబోయే ఐదు రోజుల్లో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలో సుమారు 1లక్షా 3వేల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని ఇప్పటివరకు 45 వేల టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని తెలిపారు. మిగిలినది కల్లాల్లో, బస్తాల్లో ఉందని అన్నారు. అకాల వర్షం కారణంగా తడిచిపోయిన ధాన్యం విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

వందలాది ఎకరాలు నీట మునక

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: శనివారం పడిన అకాల వర్షం కారణంగా మండలంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం వల్ల వందలాది ఎకరాల్లో కల్లాలలో వున్న ధాన్యం నీట మునిగింది.పలు చోట్ల భారీ

వర్షానికి ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. పంట కోసి వారం రోజులైనా ఇప్పటివరకు అధికారులు ధాన్యాన్ని సేకరించకపోవడం,కల్లాల్లోకి లారీలను పంపక పోవడంతో రైతులు కాపలా కాయలేక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

పిల్లలను చదివించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : పిల్లలను చదివించటంలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని మండల విద్యా శాఖాధికారి రామారావు, పంచాయతీ విస్తరణాధి కారి జె.ఎం.రత్న కుమార్ తెలిపారు. శింగగూడెం పంచాయతీలోని ఆదర్శనగర్, గొల్లగూడెం పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీతో శనివారం

సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం ఆదర్శవంతంగా అభివృద్ధి చేసిందని వీరు తెలిపారు. నాడు-నేడులో పాఠశాలలను తీర్చిదిద్దటం వల్ల విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించబడ్డాయని పేర్కొన్నారు. ప్రతీ కుటుంబంలో అందరూ విద్యావంతులు కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం భావించి స్కూల్సును అభివృద్ధి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందించారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రాజేష్, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొయ్యలగూడెం గ్రామ శివారున శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గుర్రం సురేష్ కుమార్ (40) కుటుంబ సమేతంగా శుక్రవారం రాత్రి తూర్పుగోదావరి జిల్లా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకుని మరలా శనివారం ఉదయం స్వగ్రామమైన జంగారెడ్డిగూడెం వచ్చే మార్గంలో కొయ్యలగూడెం గ్రామ శివారు బీసీ కాలనీ వద్దకు వచ్చేసరికి, జంగారెడ్డిగూడెం వైపు నుండి రాజమండ్రి వైపు వెళుతున్న లారీ ఢీ కొనడంతో, సురేష్ కుమార్ కుమారుడు సంతోష్ కుమార్ కు గాయాలు కాగా, సురేష్ కుమార్ మృతి చెందడం జరిగింది. సురేష్ కుమార్ భార్య గుర్రం మణికుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ జి. జే. విష్ణువర్ధన్ పేర్కొన్నారు.

PUBLIC NOTICE

Known to all that applicant **THOTA SRINIVASARAO,** S/o. Venkateswara Rao and Co-Applicant Thota Vijaya Lakshmi, W/o Thota Srinivasarao and have been sanctioned a Housing Loan by **REPCO HOME FINANCE LTD.,** for Take Over .

West Godavari District, Tadepalligudem Sub Registry, Tadepalligudem Municipality, 22nd Ward, E.V.M.School Road, Tadepalligudem Village Taluk, Old Door No.12-2-28, New Door No.12-5-314/1,2, R.S.No.13/1, which is an extent of 305.1/2 out of in it on Eastern Side 157.1/2 square yards bounded by:

East : Compound wall of Gangisetti Satyanarayana
South : Municipal Road
West : "A" Schedule portion building
North : Storied building of Jayavarapu Murthy

Within the above said boundaries which is an extent of 157.1/2 Square yards of Site Assessment No.1080013254 Service Connection No.3624 with all easementary rights.is in favor of **THOTA SRINIVASARAO** and the same to mortgaged by **THOTA SRINIVASARAO** of **REPCO HOME FINANCE LTD.,** Rajahmundry Branch to avail Housing loan for Take Over Rs.36,00,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

MURALI KRISHNA P,
Advocate
Office : D No.10-09-15, Opp Post Office,
Gowthami Nagar, Kovvur.

పోలవరం ప్రాజెక్టుకు డాక్టర్ వైఎస్ఆర్ పేరు పెట్టాలి

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ సంజీవని అయిన పోలవరం ప్రాజెక్టుకు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ ప్రభుత్వ సలహాదారు

పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రజలు కూడా రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టాలని ఇప్పటికే అనేక వినతులు ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా పోలవరం ప్రాజెక్టును ఆయన శనివారం సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ పనులపై ఆరాతీశారు. స్పిల్ వే, కాపర్ డ్యామ్, ట్విన్ టన్నెల్స్, ఇతర నిర్మాణ పనుల పురోగతిపై అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు డా. రాజశేఖర్ రెడ్డి కలల ప్రాజెక్ట్ గా అభివర్ణించారు. ఆయన హయంలోనే ప్రాజెక్ట్ నిర్మాణానికి వేగంగా అడుగులు పడినట్లు తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్ట్ నిర్మాణం పై దృష్టి సారించి పనుల వేగం పెంచినట్లు చెప్పారు. కరోనా, గోదావరి వరదల కారణంగా నిర్మాణ పనుల వేగం తగ్గిందని, లేకపోతే ఇప్పటికే దాదాపు అన్ని పనులు పూర్తి అయ్యేవని గుర్తు చేశారు. చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురైనట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వంలో అంబటి రాంబాబు సారథ్యంలో పనులు వేగం పెరిగినట్లు వివరించారు. బహుళార్థసాధక ప్రాజెక్ట్ అయిన పోలవరం వద్ద దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి భారీ విగ్రహం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలు వీక్షించేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.

మేడే ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : కార్మికుల దినోత్సవమైన మే డే వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి బాడిస రాము కార్యకర్తలకు సూచిం చారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో

శనివారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మే 1న మండలంలోని అన్ని శాఖలలో జెండా ఆవిష్కరించి సమావేశాలు నిర్వహించి మేడే విశిష్టత అందరికి తెలియజేయాలన్నారు. వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పిస్తూ కార్మికులకు వివిధ హక్కులు పొందటానికి ఆనాడు ఐక్యంగా కార్మికులు చేసిన పోరాటాలు అందరూ తెలుసు కోవాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ మండల కార్య దర్శి కారం ధారయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, పిట్టా ప్రసాద్, ఎర్ర మధు, కురిమెళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

విశాలాంధ్ర-ఉంగుటూరు: వైఎస్ఆర్ యూనివర్సిటీ ఛాన్సలర్ జానకిరామ్, ఆయన భార్య ఉషశ్రీ, డ్రైవర్ శీను ప్రసాద్ కలిసి తిరుపతి కారులో బయలుదేరారు. ఉంగుటూరు మండలం చేబ్రోలు జాతీయ రహదారి వద్ద శనివారం తెల్లవారుజామున కారు అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో డ్రైవరు శీను ప్రసాద్, జానకిరామ్ భార్య ఉషశ్రీ కి తీవ్ర

గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఉషశ్రీని రాజమండ్రిలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉంది. సంఘటన ప్రదేశానికి చేబ్రోలు పోలీసులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర - పెంటపాడు : విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తయారుచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నాడు-నేడు పథకం ద్వారా నిర్మాణం చేసిందని పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ఎన్. సుగుణ, వైస్ ఛైర్మన్



కళింగ లక్ష్మణరావు అన్నారు. శనివారం ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల వార్షిక సోషల్ ఆడిట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎబిఎన్వి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ఎన్. సుగుణ, వైస్ ఛైర్మన్ కళింగ లక్ష్మణరావులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కొరకు వచ్చే సంవత్సరం నాటికి వారికి కావలసిన అన్ని మౌళిక వసతులు పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం పాఠశాలల్లో ఎక్కువ మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

కుక్కల వెంకట లక్ష్మి, భర్త : కుక్కల ఏడుకొండలు, డోర్ నెం.1-77/3ఏ, పెదఅమిరం గ్రామం, కాళ్ళ మండలం, ప.గో॥జిల్లా అనునేను ఐదుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా తేది.13.04.2023 న నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.M0107037 గల పాస్‌పోర్టు ఒక కవరులో పెట్టుకుని జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి పెదఅమిరం సెంటర్‌కి వెళ్తుండగా మార్గమధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పెట్టిన కవరు జారి పడిపోయినది. ఎంతవెదికినసూ దొరకలేదు. కావున ఎవరికైననూ దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

కార్మిక కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: మేడే సందర్భంగా తలపెట్టిన కార్మిక కుటుంబాల ఆత్మీయ సమ్మేళ నం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని

ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమ సుందర్ విజ్ఞప్తి చేశారు. ఏఐటియుసి ఏరియా కమిటీ సమావేశం శనివారం సిపాయి పేట భవననిర్మాణ కార్మికసంఘం కార్యాలయంలో జరిగింది.అధ్యక్షత వహించిన డి.సోమసుందర్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో మేడే ను తొలిసారిగా 1943 మే 1 న నిర్వహించారని , తొలి మేడే నిర్వహించి ఎనభై సంవత్సరాలు పూర్తయ్యిందని తెలిపారు.తాడేపల్లిగూడెం కార్మికోద్యమ పితామహుడు, అప్పట్లో తొలి మేడే పతాకాన్ని ఎగురవేసిన అమరజీవి ఎం.వి.ఎన్. కపర్ది శతజయంతి కూడా ఈ సంవత్సరం జరుగుతుందన్నారు.తాడేపల్లిగూడెం కార్మికోద్యమానికి 2023 సంవత్సరపు మేడే ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉందని సోమసుందర్ తెలిపారు. ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం కార్మికోద్యమంలో అమరజీవి కపర్ది పాత్ర చిరస్మరణీయం అన్నారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ కపర్ది తొలుత పారిశుధ్య కార్మికులకు సంఘాన్ని స్థాపించి వారికి సామాజిక గౌరవం కోసం గట్టిగా పోరాడారని, మునిసిపల్ కార్మికులు ఎన్నో హక్కులను కపర్ది వల్లనే సాధించారని తెలిపారు. సమావేశంలో భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అంకం భాస్కరరావు, ఏరియా అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, కోశాధికారి కాకర్ల రాంబాబు, అనుబంధ సంఘాల నాయకులు కొడమంచిలి ముత్యం, కాటమరాజు, అల్లం నరేంద్ర, మండేల్లి పండు, రవి, గోకా నాగరాజు, మేళం నాగరాజు, మాదాసు సత్యనారాయణ, చంద్రశేఖర్, సత్తిసెట్టి అప్పలరాజు, బి.రామ్మోహన్, ధనాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర -నరసాపురం : మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు పిలుపునిచ్చారు. శనివారం నరసాపురంలో మున్సిపల్ కాంట్రాక్ట్, రెగ్యులర్ వర్కర్స్ సమావేశం నీలాపు నరసింహారావు, గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ 137వ మే డే కార్యక్రమాన్ని పట్టణంలో ఉన్న అన్ని

సెంటర్లలో జండా ఆవిష్కరణలు, ప్రదర్శనలు, సభలు, నిర్వహించి జయప్రదం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయరావు, నేలాపు నర్సారావు, గుమ్మడి శ్రీనివాసరావు, అమరావతి సుజాత కుమారి, యార్లగంటి రాము, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన వేతన బకాయిల చెల్లింపు పట్ల హర్షం

విశాలాంధ్ర -ఏలూరు : నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బందికి 17 నెలల పెరిగిన వేతనాల బకాయిలకు సంబంధించి శుక్రవారం పార్ట్ పేమెంట్ చెల్లించినందుకు ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణకు ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ)నాయకులు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ఏఐటీయూసీ యూనియన్ పెరిగిన వేతన బకాయిల కోసం అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. డిఎంఏ, ఏలూరు కార్పొరేషన్ అధికారులకు, మేయర్, ప్రజా ప్రతినిధులకు, పలుమార్లు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని ఏఐటియుసి ఏలూరు జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు తెలిపారు.ఎఐటి యుసి పోరాట ఫలితంగా గత సంవత్సరం అక్టోబర్ లో కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం తీర్మానం చేసిందని తెలిపారు. తీర్మానంలో భాగమే శుక్రవారం పార్ట్ పేమెంట్ చేశారని మిగిలిన బకాయిలు త్వరగా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి చెల్లించేందుకు కమీషనర్ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వాడ వాడలా మేడే జరుపుకోవాలి

విశాలాంధ్ర -భీమవరం: మేడే కార్యక్రమాన్ని వాడ వాడల జరుపుకోవాలని ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు పిలుపునిచ్చారు. మేడే సన్నాహక సమావేశం చినరంగనిపాలెం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎఐటియుసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికాగో లో రక్తం చిందించి సాధించుకున్న కార్మిక హక్కులకు దేశంలో

కార్పొరేట్ శక్తులతో ప్రమాదం ఏర్పడిందన్నారు. మేడే స్ఫూర్తితో హక్కుల సాధనకై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆకల రాము, వై.వి.ఆనంద్, పాలా త్రిమూర్తులు, పి.యాకోబు, ఎర్రబాబు, నరసింహం తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలను కలవర పెడుతున్న అకాల వర్షాలు

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : దాళ్వా మాసూళ్ల ప్రారంభం నుంచే అన్నదాతలను అకాల వర్షాలు. వెంటాడుతున్నాయి. గత పది రోజుల క్రితం కురిసిన అకాల వర్షాల వల్ల అన్నదాతలు నష్టపోయారు. దాని నుండి తేరుకున్న రైతులు ముమ్మరంగా మాసూళ్ల చేపట్టారు. ఈ వర్షాల ప్రభావానికి భయపడి రైతులు యంత్రాల ద్వారా మాసూళ్ల చేపట్టారు . యంత్రాల ద్వారా వచ్చిన ధాన్యానికి తేమ శాతం అధికంగా ఉందని, గింజ ముక్క అవుతుందని ఇలా అనేక కారణాలతో

మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేపట్టడం లేదు. దీంతో అన్నదాత చేసేదేం లేక కల్లాల్లోనే ధాన్యం నిల్వ చేశారు. మరో మారు అకాల వర్షాలు రైతులను భయపెడుతున్నాయి.

ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర -ఉండి : రైతులకు ఇబ్బంది లేని విధంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. శని వారం ఉండి మండలం ఉండి గ్రామం రైతు భరోసా కేంద్రం లోని ధాన్యం కొనుగోలు సెంటర్ ను జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి

ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రోజు వరకు ఎంత మంది రైతులు వచ్చారు, ఎంత ధాన్యం కొనుగోలు చేశారని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆర్ బి కె లో ఉన్న రిజిస్టర్లును, స్టాక్ ను పరిశీలించారు. తేమ శాతం లెక్కించే మిషన్, కాటా తదితరాలను పరిశీలించారు. రైతు బరోసా కేంద్రం నుండి ఏటువంటి పిర్యాదు రాకుండా అధికారులు, సిబ్బంది భాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచిం చారు. రైతులకు ఇబ్బంది లేని విధంగా సకాలంలో గొనె సంచులు అందజేయాలన్నారు. రవాణా, గన్ని బ్యాగులు రైతులే ఏర్పరచుకుంటే ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలు వారి ఖాతాల్లోకి జమ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్‌బికె సిబ్బంది ధాన్యం కొనుగోలు పై రైతులకు అవగాహన కల్పించి, వారి అభిప్రాయాలను తెలుసుకుని ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు.జిల్లా కలెక్టరు వెంట డిప్యూటీ తహశీల్దారు స్వామి నాయుడు, రెవిన్యూ, వ్యవసాయ, ఆర్‌బి కె సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు, ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : నాడు-నేడు, ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో పి.మల్లేశ్వరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నాడు నేడు, హౌసింగ్ నిర్మాణాల పురోగతిపై మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా హౌసింగ్

నిర్మాణాలు పూర్తి చేసేందుకు లబ్ధిదారుల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఏ దశలో నిర్మాణాలు ఉన్నాయి, ఇంతవరకు మండలంలో ప్రారంభించిన ఇల్లు వారికున్న సమస్యలు తెలుసుకోవాలన్నారు. నాడు నేడు పథకంలో మండలంలో పాఠశాల భవనాలు, మౌలిక సదుపాయాలు సత్వరమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సహకారంతో పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె.శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ యలమంచిలి శేషగిరిరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఐరన్ లోపం రాకుండా చూసుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రీయ బాల స్వస్త్ కార్య క్రమంలో భాగంగా విద్యార్థులకు ఐరన్

మాత్రలు పంపిణీ చేశారు. వేసవి సెలవులలో ఇంటి వద్ద ప్రతి గురువారం వారానికి ఒకటి చొప్పున ఐరన్ మాత్ర వేసుకోవాలని ఆరోగ్య సహాయకుడు నామాల రాజు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ప్రతి గురువారం విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఐరన్ మాత్రలు మింగాలని శరీరంలోని హిమోగ్లోబిన్ రక్తం శాతం తగ్గడం వలన కళ్ళు తిరుగుతాయన్నారు. ఈ కార్య క్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు మంజుల, రంగనాయకులు, ఉపాధ్యాయులు పార్వతి, సి.హెచ్.కృష్ణ ,దుర్గ ప్రసాద్, ఏఎన్ఎం శివ కుమారి, ఆశ కార్య కర్తలు, వర లక్ష్మీ, కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు కోట్లాది రూపాయల వ్యయం

విశాలాంధ్ర-కాళ్ళ: మండలంలోని జువ్వలపాలెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుక విద్యార్థులు ఆనందోత్సాహాలతో జరుపు కున్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని సమగ్రశిక్ష ఏ.పి.సి పి. శ్యామ సుందర్ అన్నారు. వార్షికోత్సవ

వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యకోసం ఖర్చు చేస్తున్న తరుణంలో గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని ఆయన కోరారు. మండల విద్యాశాఖాధికారి ఏ. రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అందించే జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, అమ్మవడి, నాడు నేడు కార్యక్రమాల ద్వారా బడుగు బలహీన వర్గాలకు అత్యుత్తమ విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. సమగ్రశిక్ష ఏఎం.ఓ ఎం.ఎస్ శ్రీమన్నారాయణ ఇంత చక్కని కార్యక్రమాలు చేస్తున్న పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. వెంకటరమణ, ఉప సర్పంచ్ కఠారి లక్ష్మీ పతిరాజు, ఎంపీటీసీ జి. బెనహర్, ఉపాధ్యాయులు రవీంద్ర, అప్పలనాయుడు, స్వామి, వరలక్ష్మి, వర్మ ,తల్లిదండ్రులు హాజరయ్యారు.

చంద్రబాబు కేరాఫ్ అబద్ధాలు, అవినీతి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: చంద్రబాబు కేరాఫ్ అబద్దాలు, అవినీతి, వెన్నుపోటేనని, చంద్రబాబు కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం జివిఆర్ కల్యాణ మండపంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గ్రంధి

శ్రీనివాస్ మాట్లాడారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ప్రజల మద్దతే మా బలమన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చెయ్యాలని, అబద్ధాలతో అధికారంలోకి రావాలని చూస్తున్న చంద్రబాబు కుయుక్తులను గమనించిన ప్రజలు బైబై బాబు అంటున్నారన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఎఎంసి మాజీ చైర్మన్లు తిరుమాని ఏడుకొండలు, ఏఎస్ రాజు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణకు మట్టి రవాణా

- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - కుక్కునూరు: కుక్కునూరు మండలం సీతారామ నగరంలోని చెరువుల మట్టి తెలంగాణ కు అక్రమ రవాణా అవుతోంది. రాత్రి పగలు అ తేడా లేకుండా పోలీస్ చెక్ పోస్ట్ మీదుగా అక్రమ రవాణా చేస్తూ మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. సీతారామనగరం గ్రామంలో

ఉన్న ఎర్ర చెరువు మట్టిని జెసిబిల ద్వారా ట్రాక్టర్ల కొద్దీ అక్రమంగా తెలంగాణకు రవాణా చేస్తున్నారు.అనుమతులు ఉన్నవారిలాగే పట్టపగలే అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ దాటుకుంటూ తెలంగాణకు రవాణా చేస్తున్నారు.గ్రామంలో ప్రజల అవసరాల నిమిత్తం మట్టి కావాల్సి వస్తే అనుమతులు కోసం ఇబ్బందులు పడుతుంటే,వీళ్ళు మాత్రం దర్జాగా పట్టపగలే రవాణా చేస్తున్నారు.ఇంత పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి మాఫియా పై చర్యలు తీసుకోవాలని, మట్టి అక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థులకు మంచి విద్యను అందించండి

విశాలాంధ్ర - కలిదిండి: విద్యార్థుల అభ్యున్నతికి మంచి విద్యను అందించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని పడమట పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన శశి హైస్కూల్ కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేసి వారి ఉజ్వల భవిష్యత్ కు బంగారు బాట వేసేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి అన్నారు. విద్యార్థులు రోడ్డు వెంబడి వెళ్లేటప్పుడు క్రమ పద్ధతి పాటించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ రాజు, జెడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ కట్ట నాగలక్ష్మి, ఏఎంసి వైస్ చైర్మన్ పాము రవికుమార్, సర్పంచి సాన మీనా సరస్వతి, వెంకట రామారావు, పిఏసిఎస్ చైర్మన్ ఊర. కళ్యాణి, శ్రీధర్, సిహెచ్. బాలకృష్ణ, వాసు, జి. ఫణి, నున్న. కృష్ణ బాబు, అనపర్తి బడ్డికాసులు, బత్తిన. ఉమామహేశ్వరరావు, ఉదయ్ శంకర్ మాస్టారు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదవటం మాకిష్టం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: సోమవారం నుండి ప్రారంభం కానున్న వేసవి సెలవుల్లో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల మేరకు ఫ్రీ హై స్కూల్ కుంతలగూడెం పాఠశాలలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు ప్రధానోపాధ్యాయులు రాయపూడి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా 3వ తరగతి నుండి 8 తరగతి చదివే బాల బాలికలు అందరికీ 5చొప్పున గ్రంథాలయ పుస్తకాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వేసవి సెలవు నందు ఈ గ్రంథాలయ పుస్తకాల ను తల్లిదండ్రుల వద్ద బిగ్గరగా చదవాలని సూచించారు.తద్వారా సొంతంగా కథలు తయారు చేయడం, కథను ఊహించటం, చదవడం రాయడం ,బొమ్మల గీయటం వంటి సృజనాత్మక కృత్యాలను తీరిక సమయంలో అభ్యసిస్తారని వెంకటరమణ తెలిపారు. వీరు ఎంతవరకు నేర్చుకున్నారు, కథలను ఎంతవరకు అవగాహన చేసుకున్నారు, తదితర అంశాలను ఉపాధ్యాయులు ,ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షిస్తారు.

పాలకొల్లు మేమే గెలుస్తాం

విశాలాంధ్ర-పాలకొల్లు: రాబోయే ఎన్నికల్లో, పాలకొల్లు నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేయడం ఖాయమని జడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో ఎప్పుడు లేని విధంగా భారీ మెజార్టీతో గెలుస్తామని ఆయన స్పష్టం చేశారు. శనివారం పాలకొల్లు వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి మహోత్సవం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీ చక్ర సాహిత వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ వారి ఆలయం వద్ద అమ్మవారి జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి మహోత్సవంలో 102 మంది మహిళలు ఊరేగింపు కొనసాగించారు. విఘ్నేశ్వరుడి పూజ, మండపారాధన, అమ్మవారి కలశ అవగాహన, పంచామృత అభిషేకాలు, కుంకుమ పూజ, పారాయణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జయంతి కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఏఏసి అసెస్మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో ఎన్ఏఏసి అసెస్మెంట్ పైన ఓరియంటేషన్ ప్రోగ్రాం శనివారం నిర్వహించినట్టు ఇన్‌చార్జి ప్రిన్సిపల్ పి.మధురాజు తెలిపారు. రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ వణుకూరు శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రంపచోడవరం వ్యవహరించారని ఆయన అన్నారు. ఎన్ఏఏసి వర్క్ కు సంబంధించిన ఏడు క్రైటీరియన్స్ గురించి వివరాత్మకంగా విశ్లేషించడం జరిగిందని ఆయన తెలిపారు. తెలుగు శాఖ అధ్వర్యంలో మహకవి శ్రీ శ్రీ జయంతిని నిర్వహించారు.ఈ సమావేశంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ డాక్టర్ టి. అక్కిరాజు , డాక్టర్ జి వెంకట్రావు, వెంకన్న బాబు, డాక్టర్ సిహెచ్ చైతన్య షేక్ పర్వీన్, బాల మణికంత, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థిని వై హారిక, శ్రీ శ్రీ కవిత్వాన్ని మహాప్రస్థానాన్ని చదివి వినిపించింది.

నాగరాజుకు సన్మానం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులుగా ఎన్నికైన బండారు నాగరాజును శనివారం ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు బండారు నాగరాజును పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సూర్యనారాయణ ఏఎంసి మాజీ చైర్మన్ మరడ రమావతి, ఈవోపీఆర్డి షేక్ సంసిద్ధం, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నిధులు వినియోగంపై తల్లిదండ్రులకు అవగాహన

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు పట్టణ పరిధిలో ఉన్న జీ. వీ. యస్. వి. ఆర్. యం ప్రాథమిక పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల కమిటీ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల నిధులు వినియోగంపై తల్లిదండ్రులకు అవగాహన పెంచి, బడి ఈడు పిల్లలను బడిలో చేర్పేటట్లుగా కృషి చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు త్రిమూర్తులు, శశికళ, చంద్రకళ, బొక్క భవాని దుర్గ పాల్గొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టో నూరు శాతం అమలు చేశాం

విశాలాంధ్ర,జంగారెడ్డిగూడెం: ఎన్నికల మేనిఫెస్టోని నూరు శాతం అమలు చేశామని చింతలపూడి శాసనసభ్యులు ఉన్నమట్ల ఎలిజా అన్నారు.నమ్మకం నువ్వే జగన్ శనివారంతో ముగిసిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు, సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకతీతంగా ప్రజలకు మేలు జరిగిందన్నారు.టీడీపీ నాయకులు ఏమి చేశారని సెల్ఫీలు తీసుకుంటున్నారనీ ఎద్దేవా చేశారు.సెల్ఫీలు తీసుకోవాలంటే నూటికి నూరు శాతం మ్యానిఫెస్టో అమలు చేసిన తమ పార్టీ నాయకులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,ఎంపీపీ కొదమ జ్యోతి,చింతలపూడి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జగ్గవరపు జానకి రెడ్డి,జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ,పామర్రు నియోజకవర్గ పరిశీలకులు మండవల్లి విజయ సారథి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్ పర్సన్ వందనపు సాయి బాల పద్మ, పట్టణ వైసీపీ అధ్యక్షులు పి.పి.ఎన్.చంద్ర రావు,మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు,వైసీపీ యూత్ అధ్యక్షులు పడమటి గిరిబాబు గౌడ్,నాయకులు చలమల శ్రీనివాస్,గురజాల పార్థ సారధి,పలు గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై వివక్షచూపితే చర్యలు

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర ఏలూరు: జిల్లాలో ఉన్న విభిన్న ప్రతిభావంతుల వివరాలతో కూడిన డేటాబేస్ ను రూపొందించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో శనివారం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమన్వయ కమిటీ తొలిసమావేశం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చట్టంద్వారా దివ్యాంగులకు కల్పించిన హక్కులను అమలు చేయడంతోపాటు వారి సంక్షేమానికి సమన్వయ కమిటీ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలోవున్న వివిధ ప్రతిభావంతులకు సంబంధించి మొబైల్ నెంబరు, వాట్సాప్, ఇ-మెయిల్, తదితర వివరాలతో డేటాబేస్ ను రూపొందించాలన్నారు. ఇందుకు ఎన్ఐసి నుంచి సాంకేతిక సహాయతను అందిస్తామన్నారు. డేటాబేస్ రూపొందించడం వలన పటిష్టమైన కమ్యూనికేషన్ సౌకర్యం కలుగుతుందని తద్వారా దివ్యాంగులకు సంబంధించిన నోటిఫికేషన్ నుంచి మిగిలిన ప్రతి సమాచారం వారికి అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రెండు ప్రత్యేక పడకలను వారికి కేటాయించాలనే నిబంధనలను అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగులపై వివక్షత చూపితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమంలో భాగంగా డిఎల్ఎస్ఎ ద్వారా గత 4 నెలల్లో ప్రత్యేకంగా దివ్యాంగులకోసం 11 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సంబంధించి అవగాహన శిబిరాలను కూడా తమ కార్యక్రమాలతో జోడించి నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఇంచార్జి ఎడి జి.వి. సత్యనారాయణ, కమిటీ సభ్యులు యం. మాధవీలత, డొమినిక్ డా. యం. లక్ష్మీపతి, జానంపేట డిసేల్స్ స్పెషల్ స్కూల్ ఫర్ హియరింగ్ ప్రిన్సిపాల్, పరివర్తన్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరెడ్డి, డిఎంహెచ్ఓ డా. డి. ఆశ, పంచాయితీరాజ్ ఎస్ ఇ చంద్రభాస్కర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి విజయరాజు, డిఇఓ ఎన్ వి రవిసాగర్, జిజిహెచ్ ఆర్ యంఓ శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్ ఇ భాస్కరరావు, ఐసిడిఎస్ పిడి పద్మావతి, ఎల్ డిఎం డి. వినోద్, స్కిల్ డెవలప్ మెంట్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

గందరగోళంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండల సర్వసభ్య సమావేశం శనివారం గందరగోళంగా సాగింది. మండల సమావేశం ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించి పలు సమస్యల పై నిలదీశారు. గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీరం చేస్తున్నారని ఒక రూపాయి ఉండడం లేదు, కరెంట్ బిల్లులు కట్టలేకపోతున్నాం, రోడ్డు లేవు అంటూ అధికార పార్టీకి చెందిన సర్పంచులు మండల సమావేశంలో అధికారులను నిలదీశారు. వెల్లమిల్లి సర్పంచ్ వాస్కా కుమార్ రాజ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ సమస్య ఉందని, ఈ సమస్య పరిష్కరించకపోతే గ్రామానికి వస్తే ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా డ్రైనేజీ సమస్యను తీర్చాలని ఆయన కోరారు. ఉప్పాకపాడు జనసేన ఎంపీటీసీ సభ్యుడు ఇంటి మంగరాజు మాట్లాడుతూ జల జీవన మిషన్లో మంచినీటి కలెక్షన్ ఉచితంగా ఇస్తానని చెప్పారు కానీ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే నాపై కేసులు పెట్టారని మంగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఎవరు తీసుకున్నారు చెప్పండి వారిపై చర్య తీసుకుంటామని ఎంపీపీ శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ జయలక్ష్మి ప్రశ్నించారు. దీనిపై విచారణ చేస్తామన్నారు. దీంతో సమావేశం కొద్దిసేపు రసాభాసగా కొనసాగింది. ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి మాట్లాడుతూ మండల సమావేశానికి ప్రజా ప్రతినిధులు టైం కు వస్తున్నారని, అధికారులు మాత్రం ఆలస్యంగా వస్తున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు. సమావేశం అయ్యేవరకు ఉండాలని సూచించారు. నీలాద్రి పురం సర్పంచి చదలవాడ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఒగిపోయిందన్నారు. ఉంగుటూరు పంచాయతీ కొత్త గూడెం వెళ్లే రహదారులు విద్యుత్‌కు సంబంధించి కేబుల్ లేకపోవడం వలన వీధిలైట్లు వెలగడం లేదని సమావేశంలో ఓ సర్పంచ్ పేర్కొన్నారు. ఇది ఉంగుటూరు పంచాయతీకి వర్తిస్తుందని ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని నారాయణపురం విద్యుత్తు ఏఈ శ్రీరామ్ అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి మాట్లాడుతూ జెడ్పీటీసీ నిధులతో మండలంలో రహదారుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. డిప్యూటీ తహసీల్దార్ టీ పోతురాజు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలకు సంబంధించి కొందరు వ్యక్తులు కోర్టులో కేసు వేయటంతో స్థలాలు ఇవ్వడానికి ఇబ్బంది కలిగిందన్నారు. ఉంగుటూరు పశు గణాంక అధికారి డాక్టర్ మల్లిపూడి చిన్న బాబురావు మాట్లాడుతూ వేసవి కాలంలో పశువులను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, పశువులను చల్లటి వాతావరణంలో ఉంచాలన్నారు. హౌసింగ్ ఏఈ సురేష్ బాబు మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో విద్యుత్తు వైర్లు ప్రమాద భరితముగా ఉంటే విద్యుత్ శాఖ వారు స్తంభాలు మార్చడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు సింగిరెడ్డి సూర్యనారాయణ, సర్పంచులు తమ్మిన శ్రీనివాస్, ఏలేటి సునీత సురేష్ బాబు, కంకట పద్మ లీల, ఎంపీటీసీ సభ్యులు సంద రాంబాబు, బండారు నాగరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మే 1, 2 ,3 తేదీల్లో ఫుట్‌బాల్ లీగ్ ఛాంపియన్ షిప్

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం ఫుటుబాల్ లీగ్ ఛాంపియన్ షిప్ 2023 పోటీలను మే 1, 2 ,3 తేదీల్లో ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో, పశ్చిమగోదావరి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జగపతి రాజు తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత వర్మ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి సత్యనారాయణ రాజు, పశ్చిమగోదావరి జిల్లా ఫుటుబాల్ అసోసియేషన్ అధ్యక్షులు వేమిరెడ్డి హరికృష్ణ లు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా ఏర్పాటు అయిన తర్వాత జిల్లా అసోసియేషన్ నూతనంగా ఏర్పాటయిందన్నారు. జిల్లాలో ప్రప్రదంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలతో కలిసి జిల్లాస్థాయి ఫుటుబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు క్రీడాకారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ చిక్కాల హరి మోహన్ , విద్యార్థి కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

రంగా సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-టి నరసాపురం: వంగవీటి మోహన్ రంగా సేవలు చిరస్మరణీయమని డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో దాత సాధనాల నరసింహా రావు నూతనంగా ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్ రంగా విగ్రహాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి రంగా అన్నారు. రంగా భౌతికంగా దూరమైనా ఆయన ఆశయాలు అన్ని వర్గాల ప్రజలు కొనసాగించడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్త ప్రకాష్ బాబు,తోట లక్ష్మినారాయణ, కరాటం కృష్ణ స్వరూప్,మధ్యాహ్నపు చిన పెంటా రావు, కుంబాల సత్యనారాయణ, తొమ్మిదేళ్ళ శ్రీను, జంగాల సత్యనారాయణ, పొజుల ఉదయ్, కలపర్తి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో ద్వారకా తిరుమల గురుకుల పాఠశాల ప్రథమ స్థానం

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ఇంటర్ పరీక్ష ఫలితాలలో ద్వారకాతిరుమలలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే ఇంటర్ ఫలితాలలో ప్రథమ స్థానం సాధించిందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బెజవాడ రాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం 77 శాతం, ద్వితీయ93.2 శాతం సాధించినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలకు దీటుగా గురుకుల విద్యార్థులు ఫలితాలు సాధించడం పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

విశాలాంధ్ర - కుక్కునూరు : ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలు చదివి ఫెయిల్ అయిన విద్యార్థులకు కుక్కునూరు జూనియర్ కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించడానికి అనుమతి ఇచ్చిందని ఈ అవకాశాన్ని ఫెయిల్ అయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కుక్కునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఖాసిం పీర్ తెలిపారు. మే 1వతేదీ నుండి 20వ తేదీ వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

నేటినుండి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల : ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి వైశాఖమాస తిరుకళ్యాణ మహోత్సవాలు ఆదివారం నుంచి శాస్త్రోక్తంగా ప్రారంభం కానున్నాయి. ఉదయం 9గంటలకు శ్రీస్వామివారిని అమ్మవార్లను పెండ్లికుమారుడిగానూ, పెండ్లి కుమార్తెలు గానూ చేయడంతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. 1న ధ్వజారోహణం, 2న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై గ్రామోత్సవం, 3న ఎదుర్కోలు ఉత్సవం, 4న రాత్రి 9గంటలకు శ్రీస్వామివారి దివ్య కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. 5వతేదీ రాత్రి 7గంటలు నుండి రథోత్సవం నిర్వహిస్తామని ఈవో తెలిపారు. కళ్యాణమహోత్సవాన్ని పురస్కరించుకుని ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవ ఏర్పాట్లు అన్ని పూర్తి అయ్యాయని, కళ్యాణాన్ని వీక్షించడానికి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ కార్యనిర్వాహణాదికారి వేండ్ర త్రినాధరావు తెలిపారు.

వర్షానికి తడిసిన ధాన్యం బస్తాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో శనివారం అకస్మాత్తుగా కురిసిన వర్షం వలన రోడ్డుపై ఆరబోసిన ధాన్యం రాశులు ధాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి. ఆరుగాలం పండించే శ్రమించిన పంట చేతికొచ్చిన దశలో తడిసిపోవటంతో రైతుల ఆందోళన చెందారు. దాన్యం రాశులపై రైతులు బరకాల కప్పుతున్నారు. వర్షం వలన బస్తాకు వంద రూపాయలు పైనే నష్టం జరుగుతుందని రైతులు అంటున్నారు. అధికారులు గోనె సంచులు ఇచ్చి ధాన్యం రవాణాకురు లారీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వహించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సి జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. ముదినేపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో నాడు - నేడు పథకం క్రింద రూ. 45.20 లక్షల వ్యయంతో నిర్మించిన 5 అదనపు తరగతి గదులను ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి బిడ్డను చదివించుకునే ఆర్థిక పరిణతి కల్పించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని హంగులు కలుగజేసిన ముఖ్యమంత్రి జగన్ అభినందనీయుడన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఉన్నత ప్రమాణాలతో కూడిన సౌకర్యాలు, విద్యా కానుక, విద్యా దీవెన, నాడు - నేడు పథకాలు చారిత్రాత్మకమైనవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, నిమ్మగడ్డ బిక్షాలు, ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు

ఆకివీడు నగర పంచాయతీ కమిషనర్‌గా కృష్ణమోహన్

విశాలాంధ్ర-ఆకివీడు : ఆకివీడు నగర పంచాయతీ నూతన కమిషనర్ గా జి కృష్ణమోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (వద్దేశ్వరం) నుంచి ఆయన ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో కృష్ణమోహన్ ఆముదాల వలస, పెద్దాపురం, నిడదవోలు, ఏలేశ్వరం లలో కమిషనర్ గా విధులు నిర్వర్తించారు. గత రెండేళ్ల నుంచి డైరెక్టరేట్ లో పనిచేస్తున్నారు. శనివారం బాధ్యతలు స్వీకరించిన ఆయనను నగర పంచాయతీ సిబ్బంది ఆహ్వానం పలికారు. ఇప్పటివరకు కమిషనర్ గా తిరుమల రావు ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం బాధ్యతలు స్వీకరించిన కృష్ణమోహన్ పూర్తిస్థాయి బాధ్యతలతో విధుల్లో చేరారు. ఆకివీడు నగర పంచాయతీగా ఏర్పడిన 7వ కమిషనర్ గా కృష్ణమోహన్ బాధ్యతలు చేపట్టారు.

జగనన్న మా భవిష్యత్ 80శాతం పూర్తి

విశాలాంధ్ర-టి నరసాపురం : జగనన్న మాభవిష్యత్ కార్యక్రమం మండలం లో 80శాతం కుటుంబాలకు చెందిన సర్వే పూర్తయిందని మండల వైఎస్సార్ సిపి కన్వీనర్ ఎస్ విపికెహెచ్ శ్రీనురాజు తెలిపారు. ఈనెల 7నుండి 29వరకు నిర్వహించిన జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం లో బాగంగా టి. నరసాపురం లోని వైసిపి మండల నాయకులు సొసైటీ చైర్ పర్సన్ దేవరపల్లి ముత్తయ్య ఇంటివద్ద శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనురాజు మాట్లాడుతూ మండలంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని అన్నారు. ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బండి సుబ్బారావు, బొడ్డపాటి రాంబాబు, కన్నం సర్వేశ్వరరావు, కటకం మల్లికార్జున రావు, ఉమ్మడి తేజ, సర్పంచ్ జి. సునంద తదితరులు పాల్గొన్నారు.

యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు మ్యాచ్‌లు

విశాలాంధ్ర-ముదినేపల్లి: గ్రామీణ ప్రాంతాలలో యువతను ప్రోత్సహించేందుకే క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయటం జరిగిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు.డిఎన్నార్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ముదినేపల్లిలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీల్లో ఇరుజట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపిపి చొప్పర్ల సునీత , రాచూరి రాధాసుకన్య, నాయకులు నిమ్మగడ్డ బిక్షాలు, గూడపాటి వరప్రసాద్, తాడంకి రాకేష్, రాచూరి కుమార్, దివి సతీష్, ఎం. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగన్ పాలన

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో జగన్ పరిపాలన సాగుతోందని కేతవరం సర్పంచ్ తడికలపూడి శివ మాధవి కిషోర్ కుమార్ తెలిపారు. కేతవరం గ్రామ పంచాయతీలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ కుటుంబ సభ్యుల అనుమతితో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి స్టిక్కర్ లను ఇంటి గోడలకు, తలుపులకు అంటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డపాటి రాంబాబు, బర్రె రవి బాబు, కొమ్ము సుబ్బమ్మ, నరసా రాజ్ కుమార్, కొమ్ము శ్రీను, బర్రె లక్ష్మినారాయణ, నందిపాం ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్యా భర్తలకు గాయాలు

ఒకరి పరిస్థితి విషమం

విశాలాంధ్ర-పాలకొల్లు: పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని దిగమర్రు బైపాస్ రోడ్డు వద్ద శనివారం ఉదయం గం.9 ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బైక్ పై వెనుక కూర్చున్న భార్యకు అనుకోకుండా ఫిట్స్ రావడంతో కంగారుపడ్డ భర్త, ఎదురుగా ఉన్న రైలింగ్ ను, బైక్ తో బలంగా ఢీకొట్టాడు. దీంతో అనుకోని విధంగా ఈ ప్రమాదం సంభవించింది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు భార్యా భర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. భర్త పరిస్థితి విషమంగా ఉంది. వీరిని యలమంచిలి మండలం చించినాడ పెదపేటకు చెందిన వారిగా గుర్తించారు. దిగమర్రు సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ ప్రాణాపాయ పరిస్థితిని గమనించి, అటుగా వెళుతున్న పోలీస్ పెట్రోలింగ్ వ్యాన్ లో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. సకాలంలో క్షతగాత్రులకు సహాయం అందించి ఆసుపత్రికి తరలించిన దిగమర్రు సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్‌ను పలువురు అభినందిస్తున్నారు.

రక్త దానం చేయండి నిండు ప్రాణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-అంబాజీపేట : మానవ సేవలోనే ఉంది మనిషికి తృప్తి, ఆ తృప్తి కోసం ఆపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడం మానవ ధర్మము అని, మానవ సేవలో ఉన్న తృప్తి మరొకటి ఉండదు అని శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం అండ్ ఆయుర్వేదం ఫిజియోథెరపీ హాస్పిటల్ వైద్యుడు యోగా గురువు యోగా శ్రీనివాస్ అన్నారు. ఆయన స్టూడెంట్స్ ద్వారా నిత్యం రక్త దానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు కాపాడుతూ ఈరోజుకి 11 వేలకు పైకి రక్తదానాలు వారి స్టూడెంట్స్ నుంచి చేయించి ఎందరో ప్రాణాలు కాపాడారు. ఈ భాగంగానే శుక్ర, శని రెండు రోజులలో 16 మందికి బ్లడ్ ఇప్పించి ప్రాణం పోసి ప్రాణదాతలు అయ్యారని శ్రీనివాస్ అన్నారు. అమలాపురం ఏరియా హాస్పిటల్ లో, అమలాపురంలో పలు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న 16 మంది రోగులకి వారు స్టూడెంట్స్ నుంచి బ్లడ్ ఇప్పించి ప్రాణం పోశారు.

జన సురక్ష బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- కాట్రేనికోన: కేంద్ర ప్రభుత్వ జనసురక్ష బీమాపథకాలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ కె. లక్ష్మినారాయణ కోరారు. కాట్రేనికోన మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జన సురక్ష పథకాలపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. లీడ్ బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త పథకాలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనసురక్ష పథకాలైన జీవన జ్యోతి భీమా యోజన, సురక్ష భీమా యోజన పథకాలు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. సురక్ష భీమా యోజనలో సంవత్సరానికి రూ.20 లు ప్రీమియం చెల్లించాలన్నారు .18 సంవత్సరాలు నుండి 70 సంవత్సరాలు వరకు వయస్సు ఉన్నవారు అర్హులు కాగా, ప్రధానమంత్రి జీవన జ్యోతికి సంవత్సరానికి రూ.436 లు చెల్లించాలని ,వయస్సు 18 నుండి 50 సంవత్సరాలు లోపు వారు అర్హులన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ జన సురక్ష భీమా యోజనలో సమోదు కావాలని కాట్రేనికోన గ్రామ పంచాయతీ సర్పంచ్ గంటి వెంకసుధాకర్ కోరార.ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎమ్. ఎం. వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గిడ్ల శ్రీనివాసరావు, నల్లా రాంబాబు, యూనియన్ బ్యాంక్ అధికారులు జి.ఎల్.ఎస్.సీ. వర్మ, పి. హరీష్ కుమార్ నాయక్, ఎం. రాంబాబు, వి. ఓ.ఏలు, మహిళలు పాల్గొన్నారు .

నాడు-నేడు పథకంలో 2వ దశ పాఠశాలలో 36 ప్రాజెక్ట్‌లపై సమీక్షా సమావేశం

విశాలాంధ్ర-ఆత్రేయపురం: మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లతో ఎంపిడిఓ నాతి బుజ్జి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, యం.ఆనంద్ రాజు సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ నాడు-నేడు పదకములో 2వ దశ పాఠశాలలో 36 ప్రాజెక్ట్ లపై ఏఏ కాంపోనెంట్ పనులు ఎంత వరకు పూర్తి చేసారో అనే దానిపై సమీక్షించారు. ముఖ్యంగా పాఠశాలల తరగతి గదులలో మేజర్, మరియు మైనర్ రిపేర్లు ఉన్న వాటికీ మొదటి ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే పనులు పూర్తి చేయాలాని ఆదేశించారు. తదుపరి ప్రాధాన్యత అంశముగా రన్నింగ్ వాటర్ తో టాయిలెట్ పనులు లు పూర్తి చేయాలని తెలియజేసారు. ఈ సమావేశములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీమతి నాతి బుజ్జి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీ యం.ఆనంద్ రాజు , మండల విద్యాశాఖాధికారి, శ్రీ పి.ప్రసాదరావు, ఎ.ఇ (హౌసింగ్) శ్రీ వి.వెంకట రెడ్డి , పరిపాలనాధికారి శ్రీ టి.వి.సురేంద్ర రెడ్డి మరియు మండలములోని అందరు ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

షామియానా డెకరేషన్ ఓనర్స్ - వర్కర్స్ అసోసియేషన్ వేడుకలు

విశాలాంధ్ర -కైకలూరు : కైకలూరు షామియానా డెకరేషన్ ఓనర్స్ %అ% వర్కర్స్ అసోసియేషన్ 3 వ వార్షికోత్సవసభకు ఎమెల్యే దూలం నాగేశ్వరరావు, ముఖ్యఅతిథిగా శాసన మండలి అధ్యక్షులు జయమంగళ వెంకటరమణ లు ముఖ్యఅతిథిగా కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎన్ ఆర్ మాట్లాడుతూ మంచి ఓర్పుతో చిత్తశుద్ధితో పనిచేస్తున్న అసోసియేషన్ లోని అందరికీ అభినందనలు మరియు 3వ వార్షికోత్సవ శుభాకాంక్షలు అన్నారు. అసోసియేషన్ కోరిన విధంగా వారి సమావేశములు జరుపుకోవడానికి ఆఫీస్ భవనానికి స్థలం కేటాయింపు పరిశీలనలో ఉందని త్వరలోనే కేటాయించడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం లాగా మాట ఇచ్చి తప్పటం లాంటివి లేవని, మాట ఇచ్చాము అంటే అది మన జగనన్న ప్రభుత్వంలో చేస్తామంతే మేము కిందనుంచి పైకి వచ్చిన వాళ్ళమే ప్రతి పేదవాడి కష్టము తెలిసిన వాళ్ళమే అని అన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పని చేస్తున్న టైం లో తగిన జాగర్తలు తీసుకోని పనిచెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ బొప్పన శివ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కావవరపు దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ కురెళ్ల మురళీకృష్ణ,మురిపి బాలాజీ, బొడ్డు ఏసుబాబు, ఉలిసి వెంకన్న, జామి రాంబాబు, పెద్దిరెడ్డి ప్రసాద్, ఎ. వి రాంబాబు, డి. లక్ష్మీనారాయణ, వి సల్మాన్ రాజు, కైకలూరు నియోజకవర్గ సౌండ్, లైటింగ్, డెకరేషన్ ఓనర్స్ - వర్కర్స్ వారు పాల్గొన్నారు.